తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

శనివారం
9 ఆగస్టు 2025

పేజీలు : 08

# ఆత్మీయ అనుబంధం రక్షాబంధన్!





- అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల అనుబంధాలకు తీపి జ్ఞాపకం రాఖీ...
- నువ్వు నాకు రక్ష... నేను నీకు రక్ష....
- తోబుట్టువుల మధ్య తరిగిపోని అనుబంధానికి ప్రతీక...
- నేడు రాఖీ పౌర్ణమి వేడుకలు...

**చెన్నారావుపేట, ఆగస్టు 8 (జనం సాక్షి):** అందమైన అనుబంధం... అంతులేని అనురాగం.... తోబుట్టువుల ప్రేమ... జన్మజన్మల ప్రేమానుబంధం సోదర సోదరీమణులది. ఒకరి క్షేమాన్ని ఒకరు కాంక్షిస్తూ.... అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుకునే మమతల మాగాణి... ఆడి పాడిన మధుర జ్ఞాపకాలను స్మరించుకోవడమే కాదు... కష్టాల్లో పాలుపంచుకొని బతుకు భరోసాను ఇచ్చేది తోబుట్టువే... అక్కగా.... చెల్లిగా... ఆత్మీయతను పంచుతూ సోదరుడికి శ్రీరామరక్షలా రాఖీతో బంధాన్ని ముడివేసే అపురూప పర్వదినం రాఖీ పౌర్ణమి. అంతేకాక అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ. నవీనవ జీవన విధానంలో ఎన్నో మార్పులు వచ్చినప్పటికి అంతర్లీన అనుబంధాలకు ఉన్న ఆదరణ మాత్రం తగ్గడం లేదు. తోబుట్టువుల ఆప్యాయతకు మారుపేరుగా సంబంధ బాంధవ్యాలను రక్షించేది రాఖీ పండుగనే. నువ్వు నాకు రక్ష... నేను నీకు రక్ష... అంటూ తోబుట్టువుల మధ్య అనురాగాల పూలు పూయించేది రాఖీ అని చెప్పవచ్చు. తోబుట్టువుల మధ్య జీవితాంతం కరిగిపోని అనుబంధానికి ఆధారం రాఖీ. సోదరులు ఎంత దూరంలో ఉన్న వారి మధ్య ఎన్ని విభేదాలు, బేధాభిప్రాయాలు ఉన్నప్పటికి వారి యోగక్షేమాలను కోరుతూ రాఖీ కట్టడానికి మాత్రం కచ్చితంగా వెళతారు.రాఖీ... అనురాగాల ప్రతీక... అనుబంధాల మిగతా 8లో..

## రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేద సొంతింటి కలను సాకారం చేస్తున్నాం

- వివిధ దశల్లో మూడు లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు
- స్లమ్స్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించే యోచనలో ప్రభుత్వం..
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 8 (జనంసాక్షి):** రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబం సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం నెరవేర్చుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండలోని బాలసముద్రం అంబేద్కర్ నగర్ లో జి ప్లస్ త్రీ విధానంలో నిర్మించిన 592 రెండు పడక గదుల ఇండ్లను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద లతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. కొబ్బరికాయ కొట్టి శిలా ఫలకాన్ని ఆవిష్కరించి మొదటి బ్లాకును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులను పలువురు లబ్ధిదారులు నూతన వస్త్రాలను బహూకరించారు. నిరుపేదలమైన తమకు రెండు పడక గదుల ఇండ్లను కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

వార్త మెయిన్‌లో




## 55 మందిలో 5 మంది మాత్రమే మెడికల్ ఇన్వాలిడ్ అయ్యారు

- మిగతా కుటుంబాలు రోడ్డున పడ్డాయి
- సింగరేణిలో సీమాంధ్ర అధికారులు ఆధిపత్యం
- తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామరగట్టయ్య

**భూపాలపల్లి, ఆగస్ట్ 8 (జనం సాక్షి):** సింగరేణిలో సీమాంధ్ర అధికారుల ఆధిపత్యంపై చేస్తున్నారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతల రాజన్న భవన్ లో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామర గట్టయ్య విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో రోజురోజుకు సింగరేణిలో సీమాంధ్ర అధికారుల పెత్తనం తీవ్ర స్థాయికి చేరుతుందని అన్నారు.

వార్త మెయిన్ 7లో

## కాళేశ్వరం ఆలయంలో ఘనంగా వరలక్ష్మి వేడుకలు



కాళేశ్వరం , ఆగస్టు 07 , (జనంసాక్షి): భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరంబలో శ్రావణమాసం వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు, కాళేశ్వరం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వ్రతమును ఆచరించారు. సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళా భక్తులందరికీ దేవస్థానం నుండి పసుపు, కుంకుమ, గాజులు, బ్లౌజ్ పీసులు మరియు పూజా సామగ్రి ఇవ్వడం జరిగినది. పూజ అనంతరం అర్చక స్వాములు, వేద పండితులు భక్తులందరికీ ప్రత్యేక తీర్థ ప్రసాదములు ఇచ్చి వేద ఆశీర్వచనం చేసినారు. ఈ సందర్భంగా ఆలయము మహిళలతో కలకల లాడింది.

### కాళేశ్వరం ఆశ్రమ పాఠశాలలో ముందస్తు రాఖీ వేడుకలు

- ఆడపిల్లను పుట్టనిద్దాం, పెరగనిద్దాం, చదవనిద్దాం
- మహిళల పైన జరుగుతున్న దాడులను అరికట్టాలి



కాళేశ్వరం , ఆగస్టు 08, (జనంసాక్షి): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మహాదేవ పూర్ మండలంలోని కాళేశ్వరం ఆశ్రమ బాలికల హాస్టల్లో ముందస్తుగా రాఖీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ్ మాట్లా డుతూ దేశంలో మహిళల పైన జరుగుతున్న దాడులను అరి కట్టాలని అన్నారు. మహిళలకు రక్షణ చట్టాలు పగడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాలను కోరారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు ఆశ్రమ బాలికల పాఠశాల , వసతి గృహాలలో ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన కోరారు. ఇప్పుడున్న సమాజంలో మహిళలు చదువుకునే క్రమంలో కాని ,కాలేజీలో కానీ, ఉద్యోగాలు చేసే ఆఫీసులలో కానీ లైంగికంగా వేదించబడుతున్నారని అన్నా రు.భారత రాజ్యాంగంలో మహిళలకు ఉన్నటువంటి హక్కుల్ని పగడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, చదవనిద్దాం అనేని నాదంతో ఎస్ఎఫ్ఐ ముందుకు వెళుతుంది అని తెలిపారు. దీనిని విద్యార్థులు అందరూ కూడా తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల బాలికలు, ఉపాధ్యాయులు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి, ఆగస్ట 8 (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యత, మెనూ అమలు పరిస్థితులను స్వయంగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేపట్టిన ఫ్రైడే ఫుడ్ విత్ చిల్డ్రన్స్ కార్యక్రమం నిర్వహణలో భాగంగా ప్రతి శుక్రవారం ప్రత్యేక అధికారులు వసతి గృహాలను సందర్శించి విద్యార్థులతో సహపంక్తి భోజనం చేస్తున్నారు. భోజన పదార్థాల నాణ్యత, రుచి, మెనూ ప్రకారం వం టవిధానం, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలిస్తున్నారు. విద్యార్థుల నుండి భోజనంపై అభిప్రాయాలు సేకరించి, తక్షణ సవరణ చర్యలు తీసు కోవాలని సంబంధిత సిబ్బందికి సూచిస్తున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించ డమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే వసతి గృహాల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## వింధ్య పాఠశాలలో రాఖీ పండుగ వేడుకలు



సారంగాపూర్, ఆగస్టు 8 (జనంసాక్షి): స్థానిక సారంగాపూర్ మండలంలోని వింధ్య స్కూల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఆకుల రమేష్ మాట్లాడుతూ రాఖీ పండుగ విశిష్ట తను విద్యార్థులకు తెలియజేస్తూ అందరు కూడా సోదర భావంతో మెలగా లని ఆయన తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు కే. నవీన్ కుమార్ ,శ్రీరామ్ శ్రీనివాస్, సాయినాథ్,శ్రీనివాస్ గౌడ్ ,భారతి, సుమన్య, శ్రీలత, లావణ్య,పల్లవి, సోని,అక్షయ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదుకున్న మానవత్వం

### 5000 రూపాయల ఆర్థికసాయం



ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి): ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఓ నిరుపేద కుటుంబానికి మున్నూరు కాపు మిత్ర సేవ సొసైటీ బాసటగా నిలిచింది. వివరాల ప్రకారం రణదీవే నగర్ కాలనీకి చెందిన ఏ మూల ఊషన్న గేదెలు బర్రెలు కాస్తు జీవనం కొనసాగిస్తున్నాడు. ఉన్నట్టుండి గత కొన్ని రోజుల నుంచి అతని కాలు చచ్చు బడి పోవడంతో అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో కొట్టు మిట్టాడుతుంది. విషయం తెలుసుకున్న మున్నూరు కాపు మిత్ర సేవా సొసైటీ వారు ఆయనకు మానవతా దృక్పథంతో మానసికంగా ఆయన కోలుకోవాలని రూపాయలు 5000 ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో మున్నూరు మిత్రా సేవా సొసైటీ అధ్యక్షుడు తోట శివన్న కోశాధికారి దొంతుల మధు, మరియు కార్యవర్గ సభ్యులు బొల్లు ఈశ్వర్ దాస్, వద్ది రవికుమార్, జిమ్మాఅడెల్లు , రణదీవే నగర్ కాలనీ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు జక్కుల రమేష్, ప్రధాన కార్యదర్శి నల్ల మహేందర్, మరియు యూత్ అధ్యక్షుడు శివకుమార్, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు జ్ఞానాన్ని అందించే వాడే గురువు

- జిల్లా విద్యాశాఖాధికారి



నిర్మల్ బ్యూరో, ఆగస్టు 07,(జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఐఎల్పి ఉల్లాస్ (నవభారత్ సాక్షరత కార్యక్రమం) ను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ పి.రామారావు తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జుమ్మే రాత్ పేట్ నందు నిర్వహిస్తున్న నవభారత్ సాక్షారత కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు యొక్క విలువ ప్రతి ఒక్కరికి తెలుసు అని, చదువు ద్వారా సమాజంలో మోసపోవడం అనేది జరగదని ఆయన సూచించారు. అందుకే జిల్లాలోని గుర్తించబడిన నిరక్షరా స్యులందరికి విద్యను అందించి వారి ద్వారా అక్షరాస్యతను పెంచడానికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ఈ శిక్షణ అనంతరం తదుపరి మండల స్థాయి గ్రామస్థాయిలోని వాలంటీర్ టీచర్లకు శిక్షణను అందించి గ్రామస్థా యిలో స్వయం సహాయ బృందాలతో మమేకమై ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యాశాఖకు సంబంధించిన అనేక యాప్లు ఉన్నాయని వాటిని తెలుసుకుని, వాటి గురించి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య అధికారి తిరుపతిరావు, విద్యాశాఖ సమన్వయకర్తలు నరసయ్య ప్రవీణ్ కుమార్ స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు రిసోర్స్ ఉపాధ్యాయులు నాగులరవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్



చిట్యాల జూలై 8 (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న అగ్నిమా పక కేంద్రం టేకుమట్ల, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాలకు సుమారు 50 కిలో మీటర్ల దూరం ఉందని తెలిపారు. గతంలో అగ్నిమాపక కేంద్రం మంజూరైన, ప్రారంభం చేయడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. భూపాలపల్లి నుండి అగ్నిమాపక శకటం వచ్చేసరికి ఈ మూడు మండలాల్లో ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే భారీ నష్ట జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జయ శంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలోని బట్టల షాపులో ప్రమాద వశాత్తు అగ్ని ప్రమాదం జరగగా సుమారు రెండు గంటలకు వచ్చిందని, చిట్యాల లో ఉంటే సకాలంలో వచ్చి ఉండేదని అంత భారీ నష్టం జరగకపోయేదని అన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చిట్యాల మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

### బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా నల్లగొండ అనిల్



గూడూరు,ఆగస్టు08(జనంసాక్షి): మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రానికి చెందిన నల్లగొండ అనిల్ను బీజేపీ గూడూరు మండల ప్రధాన కార్యదర్శి గా నియమిస్తూ బీజేపీ రాష్ట్ర అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది.గతంలో నల్లగొండ అనిల్ బీజేపీ లో చురుకైన కార్యకర్తగా పని చేస్తూ,ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడి గా,ఎస్సీ మోర్చా మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.బిజెపి పార్టీ కోసం చేస్తున్న సేవలు గుర్తించి,మండల ప్రధాన కార్యదర్శిగా అధిష్ఠానం బాధ్యత లను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణకు మారు పేరు బీజేపీ పార్టీ అని,పార్టీకోసం అహర్నిశలు కష్ట పడుతున్న ప్రతి కార్యకర్త బీజేపీ పార్టీలో గుర్తింపు ఉంటుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజ ల్లోకి తీసుకెళ్లానని మండలంలో బీజేపీ పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యంగా అధిష్ఠానానికి కట్టుబడి పని చేస్తానని,తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర,జిల్లా, మండల నాయకులకు,బూత్ అధ్యక్షులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 08 (జనంసాక్షి) : జనగామ జిల్లా కేంద్రంలోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్లో జరిగిన లింగాల ఘనపూర్ మండలం వడిచర్ల గ్రామ ఉపసర్పంచ్ చిటుకుల వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ వేడుకకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరు లను ఆశీర్వదించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని సిరిపురం గార్డెన్స్ లో జరిగింది. స్టేషన్ ఘనపూర్ మండలం అక్కపెల్లిగూడెంకు చెందిన యారా ఎల్లారెడ్డి కుమార్తె వివాహ వేడుకకు ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పుష్పగుచ్ఛాలుఅందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు బ్యాంకు ఖాతాలు తెరిచిన అధికారులు



నిర్మల్ రూరల్,ఆగస్టు8(జనంసాక్షి): బాలశక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ బ్యాంకు ఖాతాలు ఉండాలన్న ఉద్దేశంతో,అధికారులు బ్యాంకు ఖాతాలు తెరిచారు.ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ పాఠశాల, జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో 350 బ్యాంకు ఖాతాలు తెరిచి,విద్యార్థులకు ఇచ్చారు.ఇదివరకే సారంగాపూర్ మండలంలో ఎస్బిఐ,టిజిబి బ్యాంకుల సహకారంతో 500 ఖాతాలు తెరిపించినట్లు తెలిపారు.

# కస్తూర్బా పాఠశాలను సందర్శించిన మండల స్పెషల్ ఆఫీసర్



**చెన్నారావుపేట, ఆగస్టు 8 (జనంసాక్షి):** కస్తూర్బా పాఠశాలను మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ ఆకస్మికంగా సందర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని ఆయన సందర్శించి వంటగది, స్టాక్ రూమ్, డైనింగ్ హాల్, చుట్టూ ఉన్న పరిసరా లను పరిశీలించారు. తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, ఉపాధ్యాయునీ లు స్వప్న, కమల, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



**బచ్చన్నపేట ఆగస్టు 8 (జనంసాక్షి):** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని మహిళలందరికీ వెంటనే 25 వందలు మహాలక్ష్మి పథకం అమలు చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో బొట్టు కరుణాకర్ అధ్యక్షతన కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బోట్ల శేఖర్ ముఖ్య హోతిథిగా హాజరై మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా అగ్రవర్ణ రెడ్డి కాంగ్రెస్ నాయకులకులకు అధికంగా ఇస్తూ పేదలైన దళితులకు ఇంది రమ్మ ఇల్లు ఇవ్వడం మోసం చేస్తున్నారని కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాల్సి ందని అదేవిధంగా వెంటనే దళిత మహిళ లకు మహాలక్ష్మి పథకం జాబ్ కార్డ్ తో సంబంధం లేకుండా 2500వెంటనే ఇవ్వాలని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని లేకుంటే కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి గంధ మల్ల మనోహర్.మండల ఉపాధ్యక్షు రాలు కొమ్ము శిరీష.శ్రీపతి నరేష్.బొట్టుదుర్గ భవాని.కర్రే ఉదయ్. కనకాచారి పాల్గొన్నారు

# అడేల్లి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా అటవీ అధికారి



**సారంగాపూర్,ఆగస్టు8(జనంసాక్షి):** అడెల్లి అమ్మవారిని కుటుంబ సమేతంగా శ్రీ శరవానన్ ఐఎఫ్ఎస్, చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, బాసర సర్కిల్, నిర్మల్ శుక్రవారం దర్శించుకున్నారు.ఆలయ పూజారి వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వెంబడి రామకృష్ణారావు ఎఫ్ఆర్ఓ నిర్మల్, నజీర్ ఖాన్ ఉప అటవీ క్షేత్రాధికారి సారం గాపూర్, సంతోష్ కుమార్ డిఆర్ఓ నిర్మల్, సంతోష్, వెన్నెల, సుజాత ఎఫ్‌బిఓలు ఉన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**కాటారం ఆగస్టు 8 (జనంసాక్షి):** మండలంలోని బయ్యారం గ్రామంలో మొన్న హఠాన్ మరణం చెందిన జాగిరి శరత్ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి ధైర్యం నింపారు .గారేపల్లి గ్రామంలో భీఆర్ఎస్ పార్టీ నాయకులు, ముక్తి తిరుపతి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు,గారెపల్లి, ఎర్రగుంటపల్లి లో గుర్రాల.నరసింహులు, దంపతులు ఇటివల ప్రమాదానికి గురై, చికిత్స పొంది ఇంటికి వచ్చిన వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.గారేపల్లి లో మేకల అశోక్ , లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని తెలిసి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించడం జరిగినది గ్రామంలో ఇటీవల మరణించిన నాయిని. లచ్చయ్య గారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జక్కు శ్రావణ్ మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీగా యుగేందర్ నియామకం

**చిట్యాల, ఆగస్టు 8 (జనంసాక్షి):** తెలంగాణ గ్రామ పంచాయతీ రాష్ట్ర ఎంప్లాయిస్ యునైటెడ్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీగా మండలంలోని గుంటూరు పల్లి గ్రామ కారోబార్ పెండ్లి యుగేందర్‌ను ఏకగ్రీవంగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు సాధుల శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యుగేందర్ గత 20 సంవత్సరాల నుండి గ్రామపం చాయ తీలలో చురుకుగా పాల్గొన్నందుకు గాను అతనిని ఏకగ్రీవంగా ఎన్నుకోవ డం జరిగిందని అన్నారు. కాగా నూతనంగా ఎన్నికైన యుగంధర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్, రాష్ట్ర జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**చెన్నారావుపేట, ఆగస్టు 8(జనంసాక్షి):** మృతుల కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు.మండలంలోని ఈర్య తండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త భూక్య రాజు తండ్రి భూక్య బావుసింగ్ ఇటీవల మరణించాడు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన పిట్టల అనిల్ తండ్రి పిట్టల ఉప్పలయ్య అనారోగ్యంతో మరణించాడు.ఈర్య తండా గ్రామానికి చెందిన అంగోతు జంపయ్య తండ్రి అంగోతు బిక్య అనారోగ్యంతో మరణించాడు. మృతుల చిత్రపటాల వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతు ల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు .ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్ కుమార్, అమ్మ రాజేష్, కార్యదర్శి సాదు నర్సింగరావు, గ్రామ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, నర్మెట్ట సాంబయ్య, మూడు రమేష్, గుగులోతు రాజేందర్, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ మురళి నాయక్, మంద చిన్ను, పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు టీషర్టుల పంపిణీ

**చెన్నారావుపేట, ఆగస్టు 8 (జనంసాక్షి):** తన తండ్రి జ్ఞాపకార్థం కుమారుడు డప్పు కళాకారులకు శుక్రవారం టీ షర్టులను పంపిణీ చేశాడు. మండలంలోని ధర్మ తండా గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు, సీనియర్ యువ నాయకులు బోడ రవి తండ్రి బోడ లచ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు.తన తండ్రి జ్ఞాపకార్థకంగా 17 మంది డప్పు కళాకారులకు తన కుటుంబ సభ్యులతో కలిసి టీ షర్టులను అందించాడు.

# కాళేశ్వరం బాలికల ఆశ్రమ పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



**మహదేవపూర్ ఆగస్టు 8 (జనంసాక్షి):** కాళేశ్వరం బాలికల ఆశ్రమ పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. భారత విద్యార్థిని ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాలేశ్వరంలోని ఆశ్రమ పాఠశాలలోని బాలికలు రాఖీ వేడుకలను నిర్వహించడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ ముందస్తు రక్షాబంధన్ వేడుకలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బోడ్డు సర్మణ మాట్లాడుతూ.రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అదేవిధంగా మహిళలకు రక్షణ చట్టాలు పగడ్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలను నిర్వహించడం జరిగిందని మహిళ లను అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. అలాగే ఇప్పుడు ఉన్నటువంటి సమాజం లో మహిళలు చదువుకునే క్రమంలో కాలేజీల్లో కానీ ఉద్యోగాలు చేసే కార్యాలయాల్లో కానీ మహిళలు లైంగికంగా వేధించబడుతున్నారని భారత రాజ్యాం గంలో మహిళలకు ఉన్నటువం టి హక్కుల్ని వారికి పగడ్బందీగా అమలు చేయాలని అన్నారు.

# పటేల్ గూడెం కుందారం మధ్యలో బిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి

- సిపిఐ మండల కార్యదర్శి రావుల సదానంద్



**లింగాల గణపురం, ఆగస్టు 08 (జనంసాక్షి):** లింగాల గణపురం మండలంలోని పటేల్ గూడెం కుందారం మధ్యలో బిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని సిపిఐ మండలకార్యదర్శి రావుల సదానంద్ అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండలకార్యదర్శి రావుల సదానంద్ మాట్లాడుతూ పటేల్ గూడెం కుందారం మధ్యలో బిడ్జి పూర్తిగా కట్టకపోవడం వలన వర్షాకాలం వచ్చినప్పుడల్లా పాలకుర్తి నుంచి చిటూరు, కొల్కొండ, చీటూరు, కుందారం, పలు తండాల నుండి జనగాం జిల్లా కేంద్రానికి వచ్చిపోయే ఉద్యోగస్తులు, కార్మికులు, రైతులు, విద్యార్థిని, విద్యార్థులు అనేక అవస్థలు పడు తున్నారని అన్నారు. వర్షాకాలం వచ్చినప్పుడల్లా ఈ బ్రిడ్జి పూర్తి కాకపోవడం వలన చిన్నమడూరు, నేల పోగుల నుండి జనగాం కు రావలసిన పరిస్థితి ఏర్పడు తుంది కావున జిల్లా కలెక్టర్, సంబంధిత ఆర్అండ్బి అధికారులు స్పందించి ప్రజల అవస్థ లను దృష్టిలో పెట్టుకొని అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిని కాంట్రాక్టర్లకు చెప్పి బ్రిడ్జిని పూర్తి చేయించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో నకిరేడ్డి యాదగిరి రెడ్డి, అంబాల మల్లేష్, ఎం వెంకటేష్, ఎం శోభన్, సిహెచ్ నర్సిరెడ్డి, సుధాకర్, ఎన్ నాగయ్య, కనకయ్య, పాల్గొన్నారు.

## చిల్పూర్ దేవస్థానంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 08 (జనంసాక్షి) :** చిల్పూర్ మండలంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసము శుక్రవారం పురస్కరించుకొని శ్రీ స్వామివారి సన్నిధిలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు అర్చకులు వైభవంగా నిర్వహించారు.ఈ వరలక్ష్మీ వ్రతాలలో మహిళలు, గ్రామస్తులు అధికసం ఖ్యలో పాల్గొన్నారు.వివిధ గ్రామా ల నుండి పట్టణాల నుండి భక్తులు తండోపతండాలు గా ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకునీ వ్రత పూజా కార్యక్రమాలు వీక్షించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్తల మండలి సభ్యులు గణగోని రమేశ్, గోలి రాశేఖర్, వేముల వెంకటేశ్వర్లు, ఆలయ కార్యనిర్వహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కే మోహన్, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ,అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు రికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, రాజశేఖర్, మహేష్, కృష్ణ, ఆలయ సిబ్బంది,వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణి

• మాజీ సర్పంచ్ రవీసింగ్ రాథోడ్



**గూడూరు,ఆగస్టు08(జనంసాక్షి):** గత 10సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని గుండెంగా మాజీ సర్పంచ్ రవీసింగ్ రాథోడ్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగా గ్రామంలో నూతనంగా రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈసందర్బంగా రవీసింగ్ రాథోడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ 10సంవత్సరాల పాలనలో తెలంగాణ ప్రజలు విసుగు చెందారని,ఏ ఒక్కరికి ఒక్క రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని,గొప్పలు చెప్పుకున్న బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజలు తగిన బుద్ది చెప్పారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ 18నెలల కాలంలోనే నూతన రేషన్ కార్డులతో పాటు గ్యాస్ సబ్సిడీ,సన్న బియ్యం,రైతు బంధు,ఫ్రీ బస్సు, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు,ఇంకా పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అయన కొనియాడారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీరా మాలు నాయక్,నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ కందిక సుమలత, మండల నాయకులు శంకర్,శ్రీనివాస్, కృష్ణ,సూరయ్య,జిపీ కార్యదర్శి కంజర్ల మోహన్,లబ్ధిదారులు అజ్మీరా మౌనిక,కందిక స్రవంతి, పాల్గొన్నారు.

## లక్షెట్టపేటలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం



**లక్షట్టిపేట ఆగస్టు 8 (జనంసాక్షి):** లక్షెట్టిపేట మండలంలోని ఊత్కూర్ ,ఇటిక్యాల ఏరియాలో శుక్రవారం నాడు మంచిర్యాల జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ వైద్య శిభిరంలో 60 మందికి లక్షెట్టిపేట సివిల్ ఆసుపత్రికి 102 వాహనాల్లో తీసుకెళ్ళి ఎక్సరే తెమడ పరీక్షలు చేయడం జరిగింది.మరో 50 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించి వారరికి మందులను అంజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ ఆర్ బీఎస్ కే వైద్యులు డాక్టర్ శరత్ బాబు, డాక్టర్ శోభ , టీబీ జిల్లా కో ఆర్డినేటర్ సురేందర్, జిల్లా ఎన్ సీడి డిపీసి లక్ష్మణ స్వామి ,సూపర్ వైజర్లు సురేష్, శోభ ,మార్త , ఎంఎల్‌హెచ్ పి మౌనిక ,హెల్త్ అసిస్టెంట్లు గఫూర్, ఇసాక్ అహ్మద్, ఏఎన్ఎం విజయదర్శిని, చిలకమ్మ ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

## ఎన్‌డిఆర్ఎఫ్ అవగాహన సదస్సు



**కొత్తగూడ ఆగస్టు 8 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నాడు జాతీయ విపత్తుల నివారణ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ను కొత్తగూడ తహసిల్దార్ కె .రాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సదస్సులో ఎన్‌డిఆర్ఎఫ్ ఇన్స్‌పెక్టర్ ప్రదీప్ కుమార్ వివిధ అంశాలను ప్రయోగాత్మకంగా వివరించారు. విజయవాడ 10వ బ్యాచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో వరదలు, విపత్తులు, అగ్నిప్రమాదం వంటి సంఘటనలు జరిగిన సమయంలో ప్రజలు తమను తాము ఏ విధంగా రక్షించుకోవాలో వివరంగా చేసి చూపించారు.ఈ విధానం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రాజ్ కుమార్,ఎంపీడీవో రోజా రాణి, ఎంపీ ఓ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీపై డ్రైవర్లకు అవగాహన





**లక్షట్టిపేట ఆగస్టు08(జనంసాక్షి):** లక్షెట్టిపేట పట్టణంలోని ఫంక్షన్ హాలులో రోడ్డు సేఫ్టీపై ఆటో, టాటా ఏసీ, స్కూల్ బస్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్ర మానికి ముఖ్య అతిధిగా మంచిర్యాల ఎసిపిప్రకాష్ సర్ హాజరయ్యి డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపకూడదు లిఅతివేగం ప్రమాదకరంవా హనాల పత్రాలు అనగా ఆర్సీ, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ అన్ని వాహనాల వెంట ఉంచు కోవాలి. ముఖ్యంగా స్కూల్ బస్ డ్రైవర్స్ జాగ్రత్తగా అంకిత భావంతో వృత్తి చేపట్టాలి. మిమ్మల్ని నమ్మే పిల్లలను వాళ్ళ తల్లితండ్రులు మీతో స్కూల్స్ కి పంపడం జరుగుతుంది. వాళ్ళ నమ్మకాన్నివ మ్ము చేయకండి ప్రతి బస్సుకు డ్రైవర్ ,క్లినర్ తప్పకుండా ఉండాలి వాళ్ళ వివరాలు బస్సులో అంటిం చుకోవాలి వివిధ ప్రాంతాల్లో పిల్లలను బస్ దింపిన తర్వాత క్లినర్ వాళ్ళను దగ్గరుండి రోడ్డు దాటిం చాలి వాళ్ళు వెళ్తారులే అని ఎట్టి పరిస్థితుల్లో అనుకోకూడదు ఇప్పటి అన్ని వాహనాలు ఆకస్మిక తనికీలు చేయడం జరుగుతుంది. ఇట్టి విషయం గమనించండి ఈఆవగాహన కార్యక్రమంలో లక్షెట్టిపేట రమణ మూర్తి, లక్షెట్టి పేట ఎస్సై గోపతి సురేష్, ఎస్సై-2 రామయ్య, దండేపల్లి ఎస్సై తహసీ యోద్దీన్‌తో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు. ఈవగాహన కార్యక్రమంలో లక్షెట్టిపేట పట్టణం మండలంలోని గ్రామాలకు సుమారు 200మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా వారాహీదేవి విగ్రహ ప్రతిష్ఠాపన

• హజరైన టిపిసిసి ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు



**మల్హర్, ఆగస్టు 08(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని పెద్దతూండ్ల పంచాయతీ పరిధిలోని గాదంపల్లిలో శుక్రవారం శ్రీ వారాహీదేవి, నవగ్రహ విగ్రహాల యంత్ర ప్రతిష్టాపన మహెూత్సవం వేద మంత్రోచ్చరణల మధ్య విగ్రహాలను తీసుకు వచ్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రతిష్ఠాపన మహెూత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమంలో టిపిసిసి ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొని ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రజల శ్రేయస్సు సుఖసంపదల కోసం ప్రార్ధనలు చేశారు. అనంతరం శ్రీను బాబు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో సానుకూల భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, తాడిచర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు రమేష్, మాజీ ఎంపిపి చింతల పల్లి మాలహల్ రావు,మాజీ సర్పంచ్ రాజు నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి, యూత్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య, అడువాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్లరికల్ సమస్యలపై ప్రాజెక్ట్ ఆఫీసర్‌కి మెమోరాండం



**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి ఎస్ఆర్పి ఓసీలో క్లరికల్ సమస్యలపై ప్రాజెక్ట్ ఆఫీసర్, మేనేజర్ కి గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు మెమోరాండం సమర్పించారు.వారు మాట్లాడుతూ వే బ్రిడ్జ్ రైల్వే కరస్పాండెన్సీ బాధ్యతలు నిర్వహిస్తున్న క్లర్కులకు,అన్ని గనులు,డిపార్ట్మెంట్లలో ఇచ్చినట్లుగా ఇన్సెంటివ్ ఇవ్వాలని,క్లరికల్ సిబ్బంది వాహనాల పార్కింగ్ కోసం ప్రాజెక్ట్ ఆఫీసు పరిధిలో పార్కింగ్ షెడ్డు నిర్మించాలని,ఓపెన్ కాస్ట్ గనిలో అంకితభావంతో పనిచేస్తున్న క్లరికల్ ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి రాబోయే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసాపత్రాలతో సన్మానించాలని,క్లరికల్ సిబ్బంది సౌకర్యవంతంగా పనిచేసేందుకు అవసరమైన ఫర్నిచర్, పనికి తగినన్ని కంప్యూటర్లు,ప్రింటర్లు ఏర్పాటు చేయాలని పలు సమస్యలపై వినతిపత్రం అందించడం జరగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుస బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా,సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్,జీఎం కమిటీ చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య,ఎస్ఆర్పిఓసిపి క్లరికల్ పిట్ ఇన్చార్జి కట్ల రమేష్,క్లరికల్ సిబ్బంది బానేష్,సునీల్,శివ శంకర్, సంజయ్, జయబాబు, సత్యనారాయణ రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఎస్టి బాలుర వసతి గృహాన్ని ఐటీడీఏ ఏటీడీవో క్షేత్రయ్య సందర్శన



**మహదేవపూర్ ఆగస్టు 8 (జనంసాక్షి) :** మహదేవపూర్ గిరిజన బాలుర వసతి గృహాన్ని ఐటీడీఏ ఐటిడిఓ క్షేత్రయ్య సందర్శించినారు. హాస్టల్ విద్యార్థులను భోజన వసతి సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం కాబట్టి విద్యార్థులకు ప్రమాదము చోటు చేసుకోకుండా హాస్టల్ ఆవరణలో ఉన్న పెద్ద వృక్షా తొలగించారు. అదేవిధంగా గిరిజన కమ్యూనిటీ హాల్‌కు సంబంధించిన రిపేర్ మరమ్మతుల పనులను పరిశీలించారు. అనంతరం నేడు జరిగే ఆదివాసీ ప్రపంచ దినోత్సవం సందర్భంగా కొమరం భీమ్ విగ్రహానికి అలంకరణ ఏర్పాటులను పరిశీలించారు. ఆయన వెంట గిరిజన బాలికల వసతి గృహం వార్డెన్ సరిత. ఎస్టి బాయ్స్ హాస్టల్ వార్డెన్ రాహుల్ చక్రవర్తి. కుడిమెత సమ్మయ్య దొర ఉన్నారు.

# బీహార్లో ఓట్లు తొలగించడం అప్రజా స్వామీకం.. సిపిఎం



**బచ్చన్నపేట ఆగస్టు 8 (జనంసాక్షి):** బీహార్లో ఎన్నికల్లో 65 లక్షల ఓట్లను తొలగించడం అప్రజా సామ్యకమని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. శుక్రవారం ఓట్ల తొలగింపుకు వ్యతిరేకంగా మండల కమిటీ ఆధ్వర్యంలో ప్ల కార్డ్స్ కపట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బీహార్లో ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో ఆర్ఎస్ఎస్ మతతత్వ సిద్ధాంతాలను అమలు చేయడానికి బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో మరోసారి కుట్రకు పాల్పడుతుందని బీహార్ లో జరుగుతున్న ఈ కుట్ర రేపు దేశం మొత్తం వ్యాపించే ప్రమాదం ఉందని అన్నారు. కేంద్రంలో ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా పని చేయాలి తప్ప కేంద్ర బిజెపి ప్రభుత్వానికి కీలుబొమ్మగా ఉందని ప్రధానంగా బీహార్ లో ఎస్సీ నియోజకవర్గాలు అధికంగా ఉన్న ఓట్లు తొలగించారని బీహార్ లో ప్రతిపక్ష పార్టీల ఓట్లను దళితుల ఓట్లను మహిళల ఓట్లను ముస్లింల ఓట్లను 65 లక్షల ఓట్లను తొలగించి బీహార్ లో బిజెపి పార్టీ గెలవడానికి కేంద్ర ఎన్నికల కమిషన్ కుట్రలు పడుతుందని అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ అడుగుజాడల్లో పనిచేస్తున్న కేంద్ర ఎన్నికల కమిషన్ విధానాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఈ విధానాన్ని వెంటనేఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రామగళ్ళ అశోక్. గంధ మల్ల మనోహర్. భాశెట్టి శోభ.కొమ్ము శిరీష.కర్రేనవీన్ కుమార్.కర్రే లక్ష్మయ్య. మానే పెల్లి భూమయ్య. పాల్గొన్నారు

# భారతదేశంపై అమెరికా ప్రభుత్వం 50 శాతం సుంకం విధించడాన్ని నిరసించండి

- **ఈనెల 13వ తేదీన వరంగల్ చౌరస్తాలో జరుగు లికార్పొరేట్స్ క్విట్ ఇండియా డేలి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**
- **సంయుక్త కిసాన్ మోర్చా ఎస్కేయం పిలుపులి**



**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 8(జనంసాక్షి):** భారతదేశం రష్యా నుండి చమురు దిగుమతి చేసుకుంటున్నందుకు ప్రతీకారంగా అమెరికా ప్రభుత్వం భారతదేశం నుండి జరుగు దిగుమతులపై 50% సుంకాలను విధించడాన్ని, వ్యతిరేకించాలని ఎస్ కే యం జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు సోమిడి శ్రీనివాస్లు అన్నారు నాటి బ్రిటిష్ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన లి83వ క్విట్ ఇండియా వార్షికోత్సవ సందర్భంగాలి ఈ నెల 13వ తేదీన వరంగల్ చౌరస్తాలో సంయుక్త కిసాన్ మోర్చా ఎస్కేయం ఆధ్వర్యంలో జరుగు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈరోజు అబ్బని కుంట ఏరియా లోని తెలంగాణ రైతు సంఘం భవన్లో జిల్లా రైతు సంఘాల సమావేశం నాయకులు ఓదెల రాజయ్య అధ్యక్షతన జరిగింది.ప్రపంచంలో ఏ దేశంతోనైనా అతి తక్కువ ధరకు చమురు కొనుగోలు చేసే హక్కు భారత్ కు ఉంటుందని దీనిని అమెరికా ప్రభుత్వం గుర్తించాలని వారు అన్నారు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వంతో ద్వైపాక్షిక చర్చలు జరిపి ట్రంప్ ప్రభుత్వానికి లొంగిపోయే ప్రమాద సూచికలు కనపడుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టుపెట్టే విధానాలను వదులుకోవాలని వారు డిమాండ్ చేశారు నేడు ప్రపంచంలో జరుగుతున్న ప్రచ్చన్న యుద్ధ వాతావరణము ఏర్పడడానికి అమెరికాయే కారణమన్నారు .భారతదేశంలో నూటికి 70 శాతం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వ్యవసాయం చేస్తున్నారని ఇక్కడి వ్యవసాయ రంగంలో అమెరికా బహుళ జాతి కంపెనీలకు వ్యాపారం చేసుకునే ఒప్పందాలను చేసుకోవాలని అమెరికా ట్రంప్ ప్రభుత్వం మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తున్నదని వారన్నారు.ఇరుదేశాల మధ్య ఒప్పందం జరిగితే వ్యవసాయము మత్స్య పాడి పరిశ్రమలు బహుళ జాతి కంపెనీలు ఆక్రమించుకుంటాయని రైతులు తమ హక్కులను కోల్పోతారని ఆర్థిక భద్రత ఉండదని రైతు సంఘం నాయకులు తెలిపారు.సామ్రాజ్యవాద అమెరికా ప్రభుత్వం చేసే ఆర్థిక దిగ్బంధనాన్ని వ్యతిరేకిస్తూ జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలను వారు కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘాల నాయకులు వల్లందాస్ కుమార్, ఐత నగేష్, జక్కుల తిరుపతి, ఇనుముల కృష్ణ,ఎల్లయ్య పాల్గొన్నారు.

## భక్తులతో నిండిపోయిన భద్రకాళి దేవాలయం



**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 8(జనంసాక్షి):** శ్రావణ మాసం వరలక్ష్మీవ్రతం శుక్రవారం సందర్భంగా భక్తులు భద్రకాళి అమ్మవారిని దర్శించుకోవడానికి దేవాలయానికి పోటెత్తారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఓడి బియ్యం పోసి అమ్మవారికి చీరలు సమర్పించారు. భక్తులు ఉదయం నుండి అమ్మవారి దర్శనమునకు బారులు తీరారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు, మంచినీరు ప్రసాద వితరణ ఏర్పాట్లు దేవాలయ చైర్మన్ డా బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరిరామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి, తొగరు క్రాంతి, ఓరుగంటి పూర్ణచందర్, పాలడుగల ఆంజనేయులు, బింగి సతీష్, అనంతుల శ్రీనివాస్ రావు, జారతి వెంకటేశ్వర్లులు పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు ఆలయ ఈఓ రామల సునీత ఏర్పాటు చేశారు. అమ్మవారి దర్శనం అనంతరం ముత్తయిదువలు వాయినాలు ఇచ్చుకున్నారు. ఈ రోజు అమ్మవారిని వరంగల్ పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. పూజానంతరం అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

# కనకదుర్గ ఆలయంలో ఘనంగా సామూహిక కుంకుమ పూజ





**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 08 (జనంసాక్షి ):** మండలంలోని తాటికొండ గ్రామంలో గల కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాసము శుక్రవారం పురస్కరించుకొని కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు, సామూహిక కుంకుమ పూజలు అర్చకులు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వ ర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్ర మంలో పాల్గొన్నారు.అనంతరం అమ్మవారిని దర్శించు కుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు జీడికంటి వర్ణాచార్యులు, కనకదుర్గ అమ్మ వారి ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.అదేవిధంగా డివిజన్ కేంద్రంలోని శ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం పురస్కరించు కొని అర్చకుడు కలకోట రామానుజాచార్యుల ఆధ్వ ర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాద శ్రీనివాస్, కొలిపాక సతీష్, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లాభాలు వెల్లడించకపోతే

# ఐక్య పోరాటాలకు సిద్ధం: సిఐటియు



**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 08 (జనంసాక్షి):** సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో భారీ లాభాలు ఆర్జించినప్పటికీ, లాభాల్లో కార్మికులకు వాటా ఇప్పటివరకు ప్రకటించకపోవడాన్ని సిఐటియు ఖండించింది. వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కార్మికుల నుంచి సంతకాలు సేకరించి, యాజమాన్యానికి వినతి పత్రాలు సమర్పించారు. లాభాల ప్రకటనలో ఆలస్యం కార్మికుల్లో అసంతృప్తిని పెంచుతోందని, యాజమాన్యం ప్రవర్తన లేబర్ కోడ్ అమలుపై అనుమానాలు పెంచుతోందని అన్నారు. తక్షణమే లాభాల వివరాలు వెల్లడించకపోతే ఐక్యంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కాసిపేట, ఆర్కేపీ సీ హెచ్ పీ, వర్క్షాప్ తదితర గనుల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకట స్వామి, అల్లి రాజేందర్, రామగిరి రామస్వామి, పిట్ సెక్రెటరీలు, కార్మికులు, పాల్గొన్నారు.

# సోమేశ్వర ఆలయంలో వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు

- **ఘనంగా చండిక అమ్మవారికి పంచామృత అభిషేకం**



**పాలకుర్తి,ఆగస్టు 08(జనంసాక్షి):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రావణ మాసం రెండవ శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు అత్యంత వైభవపీతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చండికాదేవి అమ్మవారికి పంచామృత అభిషేకములు సూక్త పూజా విధానం విశేష నీరాజన ములు మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ నిర్వహించారు.సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు కుంకుమార్చన, పుష్పార్చనలు నిర్వహించి, ముత్తయి దువుల కు వాయినాలు ఇచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్, మత్తగజం నాగరాజు సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# బీహార్ ఓట్ల తొలగింపు అప్రజా స్వామికం

- **సిపిఎం ఆధ్వర్యంలో నిరసన**



**పాలకుర్తి, ఆగస్టు 08 (జనంసాక్షి):** బీహార్ ఎన్నికల్లో 65 లక్షల ఓట్లను తొలగించి ఇందులో ప్రతిపక్షాలు మైనార్టీ ఓట్లను తొలగించడాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న తీవ్రంగా ఖండించారు, శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ బీహార్లో ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో ఆర్ఎస్ఎస్ మతతత్వ సిద్ధాంతాలను అమలు చేయడానికి బిజెపి ప్రయత్నిస్తుం దన్నారు ,కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఇప్పుడు ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో మరోసారి కుట్రకు పాల్పడుతుందని బీహార్లో జరుగుతున్న ఈ కుట్ర రేపు దేశం మొత్తం వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, ప్రధానంగా బీహార్లో ఎస్సీ నియోజక వర్గాలు అధికంగా ఉన్న ఓట్లు తొలగించారని, మళ్లీ ఇండియా కూటమి గెలవడానికి ప్రయత్నం చేస్తుందన్నారు, బిజెపి సిద్ధాంతాలతో బడుగులకు ఉద్యోగ, ఆర్థిక ప్రయోజనాలు దూరమయ్యే ప్రమాదం ఏర్పడనుందని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బెల్లి సంపత్, నాయకులు పనికిరా భాస్కర్, గడ్డి సమ్మయ్య, నక్క రమేష్, జ్యోతి కొమురయ్య, సిఐటియు నాయకులు కత్తుల అశోక్, పెండ్లి భాస్కర్, వేల్పుల కుమార్, కొమురయ్య, ఏ రాజు, ఎల్లయ్య పాల్గొన్నారు.

# అడవిలో ఆవును చంపిన పులి...


- ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి
- ఎఫ్ఆర్ఓ వజహత్



**కొత్తగూడ ఆగస్టు 8 (జనంసాక్షి):** ఏజెన్సీ అడవుల్లో పులి సంచారంతో గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు.మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల ప్రజలకు పులి భయం పట్టుకుంది.అటవీ ప్రాంతంలోని గ్రామాల శివార్లలో పులి సంచరిస్తున్న ఆనవాళ్లు కనిపించడం, గత వారం రోజుల క్రితం కొత్తగూడ రేంజ్ పరిధిలోని రాంపూర్ సెక్షన్లో ఆవును పులి చంపినట్లుగా అధికారులు గుర్తించారు.ఫారెస్ట్ రేంజ్ అధికారి వజహత్ మీడియా తో మాట్లాడుతూ పులి జాడను కనుగొనే ప్రయత్నాలు చేస్తున్నామని పులి పాద ముద్రలను గుర్తించడం జరిగిందని తెలిపారు.రాంపూర్,అటవీ ప్రాంతంలో పులిని గుర్తించేందుకు అటవీ ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పంట పొలాల్లో కరెంటు వైర్లు,ఉచ్చులు పెట్టరాదని హెచ్చరించారు. పొలం పనులకు, గొర్ల మేకల కాపలాకు వెళ్లిన వాళ్ళు సకాలంలో ఇంటికి చేరుకోవాలని సూచించడం జరిగింది.పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి శ్రీకాంత్ ఫారెస్ట్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్రొబెల్ మోడల్ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

- పాఠశాల ప్రాంగణంలో అబాకస్డే నిర్వహణ



**గణపురం, ఆగస్టు 08(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సాంప్రదాయ రీతిలో నుదుటిన కుంకుమ తిలకం దిద్ది రక్షాబంధన్ వేడుకలు ప్రారంభించారు. అనంతరం విద్యార్థినిలు విద్యార్థులు ఉపాధ్యాయులు నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనమంతా దేశానికి రక్ష అని నినాదాలతో పాఠశాల గ్రౌండ్ లో హొరెత్తించారు స్వీట్లు పంచారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ మనమంతా కులమత బేధాలు లేకుండా జరుపుకునే పండుగ మనం ఐక్యంగా ఉండి మన జాతిని మన దేశాన్ని కాపాడుకోవాలని విద్యార్థిని విద్యార్థులు సోదర భావం కలిగి ఉండాలని మన సంస్కృతిని కాపాడుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.ఘనంగా అబాకస్డే వేడుకలు రక్షాబంధన్ వేడుకల అనంతరం ఇంటర్నేషనల్ అబాకస్ డే కార్యక్రమాన్ని పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి మేధాశక్తిని మెరుగు పరచుకోవడానికి వారిని గణితంలో జ్ఞానాన్ని పొందడానికి ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ల్యాదల్ల యాదగిరి గౌడ్, పబ్బా శంకర్ గౌడ్, సుంకరి జగన్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అధైర్య పడద్దు అండగా నేనున్నా

- దుద్దిళ్ళ శ్రీను బాబు పరామర్శ



**మల్హర్, ఆగస్టు 08(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి తల్లి ఐత లక్ష్మి బాయి ఇటీవల మృతి చెందగ శుక్రవారం టిపిసిసి ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి చెందిన ఐత లక్ష్మి బాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలి

- బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత

**ఏటూరునాగారం,ఆగష్టు 07(జనంసాక్షి):** మండల కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత మాట్లాడుతూ బీసీ లను అడ్డుపెట్టుకొని ముస్లిం లకు 15శాతం రిజర్వేషన్ కల్పించడం కోసం ధర్నా చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షేమా శాఖ మంత్రి, సోనియా రాహుల్ దృష్టిలో పడటం కోసం దేశ ప్రధానమంత్రి పై విమర్శలు చెయ్యడం సామజిక న్యాయమా అన్నారు. అదేవిదంగా కేంద్ర ప్రభుత్వం పైన ప్రధాన మంత్రి పై విమర్శలు చేసే ముందు మంత్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కానీ తెలంగాణలో బీసీని ఎందుకు ముఖ్యమంత్రి ని చెయ్యలేదో అలోచించి మాట్లాడితే బాగుంటదని అన్నారు. అదేవిదంగా ఢిల్లో కాంగ్రెస్ పార్టీ ముస్లిం రిజర్వేషన్ పెంచడం కోసం ధర్నా చేస్తూ స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందడం కోసం బీసీ రిజర్వేషన్ కోసం ధర్నా చేసినట్టు ప్రయత్నం చేసి అట్టర్ ప్లాప్ అయ్యారని అన్నారు. ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు బీసీ రిజర్వేషన్ పెద్ద నాటకం అని తెలుసు కొని ఢిల్లీకి వెళ్ళాక పోవడం వలన ఎస్సీ, ఎస్టీ మైనార్టీలను ఢిల్లీ తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం ముందు బల నిరూపణ చెయ్యడం సామజిక న్యాయమా మంత్రి చెప్పాలని అన్నారు. అదేవిదంగా బీసీ రిజర్వేషన్ కు బీజేపీ పార్టీ,



నాటి నుండి నేటి వరకు అనుకూలంగా ఉంది కాబట్టి బీసీ ప్రధాన మంత్రి ముఖ్యమంత్రులు అయ్యారని అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ దేశాన్ని సుదీర్ఘకాలంగా పరిపాలన చేసింది కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బీసీని ముఖ్యమంత్రిని చేసిన చరిత్ర ఉన్నదా అన్నారు. ఇప్పటికైనా మంత్రి బీజేపీ పార్టీ పై విమర్శలు చేసే ముందు కాంగ్రెస్ పార్టీ బీసీ లకు చేసిన ద్రోహం గురించి తెలుసుకొని మాట్లాడితే బాగుంటదాని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ద్రుష్టి పెట్టి తులం బంగారం, కౌలు రైతులకు సంత్సరానికి 12వేలు, నిరుద్యోగ భృతి 4016 రూపాయలు, వృద్ధాప్ప పింఛన్ 4016 రూపాయలు, వికలాంగులకు 6016 రూపాయలు ఇవ్వకుండా ప్రజల ఆలోచన విధానాన్ని డైవర్ట్ చేసి స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందడం కోసం కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న పెద్ద డ్రామా అన్నారు.

# సోమేశ్వరుడు మా ఇంటి ఇలవేల్పు దైవం

- కాటేజీల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఝాన్సీరెడ్డి దంపతులు



**పాలకుర్తి, అగస్టు 08(జనంసాక్షి):** కోరిన కోర్కెలు తీర్చి కొంగు బంగారం, శ్రీ సోమేశ్వర లక్ష్మీనృసంహస్వామి తమ కుటుంబ ఇల వేల్పు దైవమని, భక్తుల సౌకర్యార్థం కోసం కాటేజీలు నిర్మించేందుకు భూమి పూజ చేసినట్లు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆలయం ఆవరణలో కాటేజీల నిర్మాణానికి వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఝాన్సీరెడ్డి, ఆమె భర్త రాజేందర్రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం కోసం కాటేజీలు నిర్మించ తలపెట్టుకున్నట్లు ఆమె తెలిపారు. మొదటి సారిగా పాలకుర్తిలో సోమేశ్వర స్వామిని దర్శించుకొని పూజలు చేశామని, గత ఎన్నికల్లో అత్యదిక మెజారిటీతో ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారని అన్నారు. ఇక్కడి ప్రజల రుణం తప్పకుంట తీర్చుకుంటామన్నారు. నియోజకవర్గ ప్రజల ఆధరణ ఎంతో విలువైన దని అన్నారు. నియోజవర్గానికి అండగా ఉంటూ అభివృద్ధి చేస్తామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోఅభివృద్ధి పరిచేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. కాటేజీల నిర్మాణానికి ఎంత ఖర్చునైనా భరిస్తామన్నారు.అంతకుముందు శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు, ఈ సందర్భంగా అర్చకులు స్వామి వార శేష వస్త్రాలను అందజేసి వారిని సన్మానించారు, ఈ కార్యక్రమంలో నాయకులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, వీరమనేని యాకాంతరావు, లావుడ్యా మంజుల, భాస్కర్, గాదెపాక భాస్కర్, గడ్డం యాకసోమయ్య, ఎండి మదర్, మేడారపు సుధాకర్ ఉన్నారు.

# కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

- గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



**కొత్తగూడ ఆగస్టు 8 (జనంసాక్షి ):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడెం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డి.ఎస్.పి సూచన మేరకు కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని గూడూరు సిఐ సూర్య ప్రకాష్ అన్నారు.అక్రమంగా గుడుంబా తయారు చేసిన, సరఫరా చేసిన చట్ట రీత్యా చర్యలు తప్పవని అన్నారు.అక్రమ గుడుంబా తయారీ స్థావరాలపై, పోలీస్ అధికారులు, సిబ్బంది దాడులు నిర్వహించారు.పట్టుబడిన బెల్లం పానకాన్ని, గుడుంబాను స్వాధీనం చేసుకొని పోలీసులు ధ్వంసం చేశారు.సరైన వాహన పత్రాలు, నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకుని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ నిషేధిత నాటు సారా తయారు చేయడం చట్టవ్యతిరేకమైన చర్య అని, గుడుంబా తాగడం అనేది ఆరోగ్యానికి చాలా హానికరమన్నారు.కానీ కొంతమంది ప్రభుత్వం పాలసీకి వ్యతిరేకంగా డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో రహస్యంగా ఇండ్లు, పంట పొలాల వద్ద, అటవీ ప్రాంతాల్లో విచ్చలవిడిగా కలుషిత నాటుసారా తయారు చేస్తున్నా రన్నారు .చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారి పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, త్వరలో వారిని కూడా పట్టుకొని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామాల్లో ఎవరైనా రహస్యంగా గుడుంబా అమ్మిన తయారుచేసి సరఫరా చేసిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్డెన్ సెర్చ్ లో గూడూరు ఎస్సై , గిరిదర్ రెడ్డి, కొత్తగూడ ఎస్ఐ. రాజ్ కూమార్, గంగారం ఎస్సై. రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి మహిళ మృతి



**కాసిపేట ఆగస్టు 8(జనంసాక్షి):** కాసిపేట మండలంలోని దేవాపూర్ కు చెందిన గంగాధరి వాణి వయస్సు (44) సంవత్సరాలు పురుగుల మందు తాగి మృతి చెందారు. ఎస్ ఐ గంగారాం తెలిపిన వివరాల ప్రకారం.. దేవాపూర్ గ్రామానికి చెందిన శంకర్ తో వాణికి 20 ఏళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు ఉన్నారు. గత కొంతకాలంగా శంకర్ పనులు చేయకుండా మద్యానికి బానిసయ్యాడు. దీంతో కుట్టు మిషన్ ద్వారా ఆమె డబ్బులు సంపాదిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవలే ఖర్చులు పెరిగి, అప్పుల బాధతో మానసిక వేదనకు గురై బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఇంట్లో గుర్తు తెలియని పురుగుల మందు సేవించింది. దీంతో భర్త వెంటనే స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం 5.30కి ఆమె మృతి చెందిందని పోలీసులు తెలిపారు. మృతురాలి తండ్రి భూమయ్య ఫిర్యాదు చేయగా దేవాపూర్ ఎస్ఐ గంగారాం దర్యాప్తు చేస్తున్నారు.

## టేకుమట్ల మండలంలో హర్ ఘర్ తిరంగా యాత్ర

• లింగంపల్లి ప్రసాద్ రావు

**టేకుమట్ల ఆగస్టు 08 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన హర్ ఘర్ తిరంగా" ఉద్యమం దేశవ్యాప్తంగా ప్రజల్లో దేశభక్తిని చాటే అద్భుతమైన కార్యక్రమంగా నిలుస్తోంది.ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగరాలని కోరుతూ, ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది.జెండా మోయడం ఒక్కటే కాదు అది మన దేశ ప్రజల పట్ల గౌరవాన్ని చూపించడ మే కాదు, యువతకు మన స్వాతంత్ర్య పోరాట గాథల్ని గుర్తు చేసే అవకాశమిది అని పేర్కొన్నారుజిల్లాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని అత్యంత భద్రముగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు బీజేపీ నాయకులు ముందుండాలని పిలుపునిచ్చారు.ప్రజల్లో జాతీయత గర్వాన్ని పెంచేందుకు ఇంటింటా జెండా ఉద్యమం బలమైన సామూహిక సంకల్పంగా ముందుకు సాగాలి. అనంతరం హర్ ఘర్ తిరంగా కార్యాచరణ షెడ్యూల్‌ను వెల్లడించారు ఈ కార్యక్రమాల అమలుతో జాతీయ ఐక్యతను బలోపేతం చేయాలన్నదే పార్టీ లక్ష్యం. ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండల మాజీ అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, బిజెపి సీనియర్ నాయకులు కూర సురేందర్ రెడ్డి , బట్టల మొగిలి ,మండల ప్రధాన కార్యదర్శిలు బండారి సమ్మయ్య , గాజుల అజయ్ , మండల ఉపాధ్యక్షులు తక్కలపల్లి రామారావు ,గుండబోయిన తిరుపతి, అంకాల స్వామి , బీజేవైఎం మాజీ మండల అధ్యక్షుడు పంజల కుమార్ గౌడ్ , ధనవేన కుమార్, దేశెట్టి లక్ష్మయ్య వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఏపీవో శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**పాలకుర్తి, ఆగస్టు 08(జనంసాక్షి):** గత నెలలో గుండెపోటుతో మృతి చెందిన దేవరుప్పుల మండల ఏపీవో కమ్మగాని శ్రీనివాస్ కుటుంబానికి జిల్లాలోని ఈజీఎస్ ఉద్యోగులు శుక్రవారం రూ.1 లక్షా 5 వేలను డీఆర్డీవో పీడీ వసంత చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి జిల్లాలోని ఈజీఎస్ ఉద్యోగులంతా కలిసి శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేయడం గర్వంగా ఉందన్నారు.

# మూత్రశాలలు లేక

## ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ఎమ్మార్పీఎస్

• జిల్లా అధ్యక్షులు రాజయ్య

**టేకుమట్ల ఆగస్టు 08 (జనంసాక్షి):** టేకుమట్ల ఉన్నత పాఠశాల నందు మూత్రశాలలు లేక రోడ్డు పైకి వస్తున్న విద్యార్థులు.ప్రమాదం జరిగితే భాద్యులు ఎవరు.పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కరువు..ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగటేకుమట్ల ఉన్నత పాఠశాల నందు టాయిలెట్స్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యావ్యవస్థ ను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని , కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని, టేకుమట్ల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాల కోసం 10 లక్షలు రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేశాం అని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే టాయిలెట్స్ లేక విద్యార్థులు పడుతున్న అవస్థలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. టాయిలెట్స్ లేక విద్యార్థులు రోడ్డు మీదకి రావడం మూలంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,ప్రమాదం జరిగితే భాద్యులు ఎవరు అని ప్రశ్నించారు.

ఇకనైనా ఎమ్మెల్యే అధికారులు స్పందించి విద్యార్థులకు సరిపడా మూత్రశాలలు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా, రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రేణుకుంట్ల రాము మాదిగ, బొజ్జపల్లి ప్రభాకర్ మాదిగ పాల్గొన్నారు.

# అరవింద పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 8(జనంసాక్షి):** రాఖీ పండుగను పురస్కరించుకొని వరంగల్ నగరంలోని రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాలలో విద్యార్థినీలు విద్యార్థులకు రాఖీలు కట్టి సోదరీ భావాన్ని చాటుకున్నారు. అనంతరం మిఠాయిలు తినిపించుకొని ఒకరికొకరు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ హిందువులు జరుపుకునే పండుగలలో ముఖ్యమైనది రాఖీ పండుగ అని అన్నారు. అన్నా చెల్లెళ్లు, అక్క తమ్ముళ్ల మధ్య ప్రేమకు సూచికగా ఈ పండుగను జరుపుకుంటారు. రాఖీ అనగా రక్షణ బంధం అని అర్థం. సోదరీమణులు తమ సోదరులు ప్రతిపనిలో విజయం సాధించాలని కోరుకొని రాఖీ కడుతారు. అనంతరం మిఠాయిలు తినిపించి హారతి ఇచ్చి తమ క్షేమాన్ని కోరుకుంటారు. సోదరులు తమ సోదరికి జీవితాంతం రక్షణగా ఉంటామని వాగ్దానం చేస్తారని తెలిపారు .విద్యార్థులు పాఠశాలలో సోదర భావముతో ఒకరికొకరు రక్షణగా ఉంటూ మంచి వాతావరణంలో విద్యను అభ్యసించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీని పరామర్శించినఆడే గజేందర్



**నేరడిగొండఆగస్టు8(జనంసాక్షి):** మండలంలోని వదూర్ మాజీ ఎంపీటీసీ ఉప్పు పోశెట్టికి అలాగే అదే గ్రామానికి చెందిన షేక్ నసీర్‌లు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడటంతో శుక్రవారం రోజున బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఇరువురి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాయని రవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉషన్న పాలశంకర్ మహేందర్ చంద్రశేఖర్ బొలిశెట్టి రాములు ఇసాక్ రామక్రిష్ణ గంధం నవీన్ వీరన్న రాములు కాశన్న ఉన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండాలని

• గంగాధరన్ రమణి



**పెద్దవంగర ఆగష్టు 08(జనంసాక్షి):** ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎన్ హెచ్ ఎస్ ఆర్ సి కమిటీ సభ్యులు గంగాధరన్, రమణి అన్నారు. శుక్రవారం మండలంలో వడ్డేకొత్తపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేశారు.ప్రజలకు అందుబాటులో ఉండాలని మంచి వైద్యం అందించాలని. డాక్టర్లకు సూచనలు ఇచ్చారు. పలు రికార్డులు,దవాఖాన పరిసరాలను గదులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నీలోహన , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలిత, డిస్టిక్ క్వాలిటీ మేనేజర్ సురేష్ , సిహెచ్ఓ డాక్టర్ రాజకుమార్, ఏఎన్ఎం జోష్ణ బూబా, హెచ్ ఎ హేమ, ఆశ వర్కర్లు రజిత, పుష్ప, హేమలత పంచాయతీ సెక్రెటరీ పరమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

• గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 300 మంది పేద విద్యార్థులకు సహాయం




**ములుగు ప్రతినిధి,ఆగష్టు 07(జనంసాక్షి):** జిల్లా లోని ఏటూరునాగారం, తాడ్వాయి మండలలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారు, మండలలలోని కటాపూర్, గంగారం, కౌశెట్టివాయి, ఏటూరు నాగారం, ఆకులవారి ఘనపూర్ గ్రామాల లోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న సుమారు 300 మంది నిరుపేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పెన్నులు, నోట్ పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులు కటాపూర్ ప్రధానోపాధ్యాయులు పాయం మానేశ్వరావు మాట్లాడుతూ, నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం చాలా అభినంద నీయమని, సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది జిఎస్ఎస్ ప్రతినిధులు ముర్రం రాజేష్, కంతి ముత్తయ్య, కె పుల్లారావు, ఉపాధ్యాయులు మల్లెల స్వప్న,వంశీ ,వి రాంబాబు, జి రవీందర్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌ను వెంటనే నిలిపివేయాలి



**పాలకుర్తి, ఆగస్టు 08(జనంసాక్షి):** కేంద్ర ఎన్నికల కమీషన్ అమలు చేస్తున్న ఎస్ఐఆర్ను వెంటనే నిలిపివేయాలని సీపీఐ (ఎం-ఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా రమేష్ రాజా హాజరై మాట్లాడారు. కేంద్రం లో అధికారంలో ఉన్న ఫాసిస్టు ప్రభుత్వం బీజేపీ, ఆర్ఎస్ఎస్ రహస్య ఎజెండాను అమలు చేస్తోందని అన్నారు. అందుకు రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగిస్తుందన్నారు. అందులో భాగంగానే ఎన్నికల కమీషన్ ను ప్రభావితం చేస్తూ బీహార్ రాష్ట్రంలో ఎస్వీఆర్ ను అమలు చేస్తోందని. అన్నారు. దీని అమలు పలితంగానే బీహార్లో 64 లక్షల మంది బీహారీల ఓటు హక్కును కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటర్ల పౌరసత్వాన్ని నిరూపించే అధికారం ఎన్నికల కమీషన్కు లేదని అది హోంశాఖ పరిధిలోని తెలిపారు. ఆ రాష్ట్రంలో ప్రతిపక్షాలకు చెందిన ఓట్లను, మైనారిటీ, నిరక్షరాస్యత గల ఓటర్లను పెద్దఎత్తున తొలగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య, తాళ్లపల్లి మల్లయ్య గౌడ్, మండల నాయకులు జీడి సోమయ్య, కళింగ రాజు, పాల్గొన్నారు.

## చిరంజీవి జన్మదిన వారోత్సవాలను జయప్రదం చేయండి

• శ్రీరాముల శ్రీనివాస్



**నిర్మల్ టౌన్, ఆగస్టు 08,(జనంసాక్షి):** అఖిలభారత చిరంజీవి యువత ఆధ్వర్యంలోచిరంజీవి జన్మదిన వారోత్సవాలను పురస్కరించుకొని అఖిల భారత చిరంజీవి యువత మెగా పాటల పోటీలు నిర్వహించ తలపెట్టడం జరిగింది. మన ప్రాంతంలోని గాయనీ గాయకులను ప్రోత్సహించాలన్న సంకల్పంతో క్వార్టర్ ఫైనల్స్ నిర్మల్‌లో నిర్వహిస్తున్నామని ఆసంఘం జాతీయ ఉపాధ్యక్షులు శ్రీరాములశ్రీనివాస్ తెలిపారు.ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల తోపాటు రవీంద్ర భారతి,హైదరాబాదులో జరిగే సెమీఫైనల్స్ లో పాల్గొనే అవకాశం ఉంటుం దని,. పట్టణంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవన సమావేశ మందిరంలో ,ఈనెల 10 ఆదివారం జరిగే క్వార్టర్ ఫైనల్లో పాల్గొనదలచిన వారు 8317673698 , 9390022111,నంబర్లను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని అయన కోరారు.

# ఆత్మీయ అనుబంధం.. రక్షాబంధన్!

తీపి జ్ఞాపిక... అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల అనుబంధాలకు జన్మజన్మల సంబంధాలకు వారధి... అంతేకాదు... రాఖీ అంటే రక్ష... రాఖీ అంటే అభయం... ఒక భద్రత... ఒక భరోసా... అందుకే జగతిలో రాఖీ పండుగకు ఎనలేని ప్రాముఖ్యత ఉంది. తరాలు మారుతున్నా తరగని సోదర ప్రేమకు నిలువెత్తు రూపమై నిలుస్తోంది. రాఖీ అనుబంధాలను పంచుతూ ఆత్మీయతను నింపుతోంది... ఆనందాలను పంచుతోంది.. ఇంటింటా రాఖీ పున్నమి వెలుగు విరజిల్లుతోంది.. నేడు శనివారం రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్) సందర్భంగా జనం సాక్షిలో ప్రత్యేక కథనం...





**రక్షాబంధనంతో రక్షణ...**

రక్షాబంధనంతో రక్షణ కల్పించాలనే ప్రతిజ్ఞ ఆత్మీయులకు భరోసా కల్పించడం కోసం ఈ పండుగను జరుపుకుంటారని ధర్మశాస్త్రం చెబుతుంది. ఒకరినొకరు రక్షించుకోవడం కోసం ఈ పండుగను జరుపుకుంటారని ఒక నమ్మకం. పూర్వం రాజ వంశాల నుండే ఈ పండుగ ప్రారంభం అయిందని పురాణాలు చెబుతున్నాయి. రాజులు యుద్ధాలకు వెళ్లే ముందు ఏదైనా కార్యం తలపెట్టే సమయంలో రక్షను కట్టుకునేవారు. రాఖీ పౌర్ణమి నాడు కట్టే రక్షలో అసామాన్యమైన విష్ణు శక్తి ఉంటుందని ప్రజల ప్రగాఢ విశ్వాసం. పూర్వకాలంలో భర్తకి భార్య రక్షణ కోసం రాఖీ కట్టేది. దేవదానవ యుద్ధంలో ఇంద్రుడికి విజయం కలగాలని సచిదేవి రక్ష కడుతుంది. కుల మతాలకు అతీతంగా ఆనాటి కాలంలో అంతటి విశిష్టతను సంపాదించుకున్న రాఖీ పండుగ నేటి యుగంలోను ఆడపడుచులు అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారు.

**రాఖీ ఎప్పుడు కట్టాలి...**

సాంప్రదాయం ప్రకారం వేకువ జామునే లేచి తలంటు స్నానం చేసి రక్షను పూజించాలి. ఆ తర్వాత ఆడపడుచులు అన్నదమ్ములకు నుదుట తిలకం పెట్టి శ్రావణ పూర్ణిమనాడు మధ్యాహ్న సమయంలో రాఖీలు కట్టాలని శాస్త్రాలు చెబుతున్నాయి. తర్వాత నోరు తీపి చేయడం సాంప్రదాయం. మనం చేసే ప్రతి పనికి కర్మ సాక్షిగా సూర్యనారాయణుడు, మధ్యాహ్నవేళ సూర్య కిరణాల తాకిడి ఎక్కువగా ఉంటుంది. అంతటి తేజస్సు రాఖీలో ఇమిడి ఉంటుందని నమ్మకం.

**సోదరుల ఇంటికి... లేదా ఆన్ లైన్ లో ఆత్మీయత...**

ఆడపడుచుల పెళ్లి తర్వాత ఎంత దూరంలో ఉన్నప్పటికి రాఖీ పండుగ రోజు మాత్రం తమకు అత్యంత ఆత్మీయులైన సోదరులకు రాఖీలు కట్టడానికి ఆడపడుచులు వారి ఇంటికి వెళుతుంటారు. ఎవరైనా ఇతర దేశాల్లో, రాష్ట్రాల్లో స్థిరపడి తప్పని పరిస్థితులలో రాలేని పక్షంలో ఉంటే కొరియర్ లేదా పోస్టుల ద్వారా రాఖీలు పంపి తమ ఆప్యాయత, అనురాగాన్ని చాటుకునేవారు. కాని ఇప్పుడు మారుతున్న ఈ పోటీ యుగంలో ట్రెండు మారిపోయింది. ఆన్ లైన్ రాఖీల కాలం నడుస్తుంది. వాట్సప్, ఫేస్ బుక్, ట్విట్టర్, జిమెయిల్, ఇతర ఇంటర్నెట్ సాధనాల ద్వారా కూడా రాఖీల చిత్రాలను పంపించి శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. కాని నేరుగా కలిసి ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటేనే పండుగ పరమార్థం నెరవేరుతుంది. అంతేకాక ఆన్ లైన్ లో బంధాలను అంతగా పంచుకోలేమని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.

**మార్కెట్లో వెలసిన రాఖీ దుకాణాలు...**

రాఖీ పండుగను పురస్కరించుకొని మార్కెట్లో ఎన్నో రాఖీల దుకాణాలు వెలిశాయి. వినియోగదారుల డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా వివిధ డిజైన్లలో ఉన్న రాఖీలను అందుబాటులో ఉంచారు. అక్క, చెల్లెలు తమ అన్న, తమ్ముళ్లకు రాఖీలు కట్టడానికి మార్కెట్లో ఉన్న దుకాణాలలో వివిధ రకాల రాఖీలను కొనుగోలు చేస్తున్నారు. వివిధ డిజైన్లలో ఉన్న రాఖీలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. రూ.5 నుండి మొదలుకొని రూ. 200 లేదా 500 వరకు రాఖీలను బట్టి మార్కెట్లో అమ్మకాలు చేపడుతున్నారు. అదేవిధంగా మార్కెట్లో వెండి, బంగారంతో తయారుచేసిన రాఖీలు కూడా అందుబాటులో ఉన్నాయి. అలాగే స్వీట్ షాపుల్లో వివిధ రకాల స్వీట్లను కొనుగోలు చేస్తున్నారు.



## కనకదుర్గ ఆలయంలో ఘనంగా సామూహిక కుంకుమ పూజ

**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 08 ( జనం సాక్షి ) :** మండలంలోని తాటికొండ గ్రామంలో గల శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం లో శ్రావణమాసము శుక్రవారం పురస్కరించుకొని కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు, సామూహిక కుంకుమ పూజలు అర్చకులు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వ ర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్ర మంలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించు కుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు జీడికంటి వర్ణాచార్యులు, కనకదుర్గ అమ్మ వారి ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

అదేవిధంగా డివిజన్ కేంద్రంలోని శ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం పురస్కరించు కొని అర్చకుడు కలకోట రామానుజాచార్యుల ఆధ్వ ర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాద శ్రీనివాస్, కొలిపాక సతీష్, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్లగుంట గ్రామంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం వేడుకలు

**వరలక్ష్మీ వ్రతం వేడుకల్లో పాల్గొన్న మహిళలు**



**ములుగు/వెంకటాపూర్,ఆగస్టు8(జనం సాక్షి):** వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలోనీ శ్రీ సీతారామ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం ను మహిళలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వరలక్ష్మీ వ్రతం లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడి ప్రధాన పూజారి ముడుంబై వంశీ కృష్ణమాచార్యులు వరలక్ష్మీ వ్రతం మహత్యం సవివరంగా తెలియజేసి, లక్ష్మీదేవి అష్టోత్తర శతమాలీ వినిపించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మందల చిన్న వెంకటరమణ రెడ్డి, కొండల కృష్ణమూర్తి, మందల మధుకర్ రెడ్డి, పిన్ రెడ్డి సంజీవరెడ్డి, మందల ప్రభాకర్ రెడ్డి, గువ్వసూరయ్య, రామగిరి శ్రీనివాస్, మహిళలు రమ, రాణి, సృజన, స్వాతి, శైలజ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 08 (జనంసాక్షి):** పట్టణంలోని ఆంధ్రా బ్యాంకు ఎదురుగా రెల్లి కులస్థుల ఆధ్వర్యంలో పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన శుక్రవారం చేశారు. ప్రధాన పూజారులు ఉదయం నుండి ప్రత్యేక హెూమాలు, పూజలు చేశారు. రెల్లి కులస్థుల కుల దైవం అయిన పోలరమ్మ తల్లి విగ్రహాన్ని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయంలో ప్రతిష్ఠించారు పూజారులు. అలాగే ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాగశాలలో కమిటి సభ్యుల దంపతులు హెూమంలో పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

**నోముకున్న మహిళా భక్త గణం**



రామకృష్ణాపూర్, ఆగస్ట్ 08 (జనంసాక్షి): శ్రావణ మాసం వరలక్ష్మి వ్రతం సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని ప్రధాన ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక విజయ గణపతి దేవాలయంలో సంతోషిమాత ఆలయంలో అర్చకులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతమును వైభవంగా నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వరలక్ష్మి వ్రతం నోముకున్నారు. ప్రధాన అర్చకులు వరలక్ష్మి వ్రతం విశిష్టతను భక్తులకు తెలియజేశారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**ఎస్ఐ బి.గిరిధర్ రెడ్డి.**

**గూడూరు,ఆగస్టు 08 (జనంసాక్షి):** గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను గూడూరు పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్లగా గూడూరు ఎస్ఐ గిరిధర్ రెడ్డ్ తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం సమయంలో బ్రాహ్మణపల్లి గ్రామంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రాగా పోలీసు వారు వెంటనే బ్రాహ్మణపల్లి గ్రామానికి చేరుకుని, అక్కడ పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులు పాస్తం రాంబాబు, వయసు 25 సం,,లు, వృత్తి వ్యవసాయం, బ్రాహ్మణపల్లి, కడమాంచె అంజన్న, వయసు 28 సం,,లు, వృత్తి వ్యాపారం, బ్రాహ్మణపల్లి, పాస్తం చిన్న లచ్చిరాం, వయసు 30 సం,,లు, వృత్తి వ్యాపారం, బ్రాహ్మణపల్లి, వానరాసి రమేష్, వయసు 35 సం,,లు, వృత్తి వ్యాపారం, అయోధ్యపురం, నలుగురు గూడూరు మండలం వారే, వారిని అదుపులోకి తీసుకున్నారు. సంఘటన స్థలంలో 106 ప్లేయింగ్ కార్డులు, 2,000 వేల నగదు, 2 మొబైల్ ఫోన్లు, 2 బైక్, లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.